మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :305 శనివారం ఆగష్టు 29 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# రాఖీ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

- మంత్రి దామోదర్ రాజనర్సింహ కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క
- ఆత్మీయ వాతావరణంలో రక్షాబంధన్ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. రాఖీ కట్టిన మహిళా నాయకురాళ్లను మంత్రి సాదరంగా ఆహ్వానించి వారి అభినందనలు స్వీకరించారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు దామోదర్ రాజనర్సింహకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటారు. అనంతరం వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులతో కొద్ది సేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాఖీ



పౌర్ణమి సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ఆత్మీయత పెంపొందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ 2

# రైతు సంక్షేమానికి తుమ్మల కీలక ఆదేశాలు



- యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలకు
- ఎరువుల లభ్యత, ఫెర్టిలైజర్ యాప్‌పై సమీక్ష
- ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ
- రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు వేగవంతం

2

# కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు



- రాఖీ పండుగ సందర్భంగా ఆత్మీయ వేడుక
- బీఆర్ఎస్ అధినేతను కలిసిన నాయకులు
- శుభాకాంక్షలు తెలిపిన మహిళా నేతలు
- ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి

2

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం రేవంత్

- జూబ్లీహిల్స్ నివాసంలో రక్షాబంధన్
- మహిళా ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు
- బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ప్రత్యేక సందర్శన
- అంధ బాలికల ఆశీస్సులు అందుకున్న ముఖ్యమంత్రి

2

# పోలవరం జలహారతికి సర్వం సిద్ధం

- సెప్టెంబర్ 2 పర్యటనపై సమీక్ష
- అధికారులకు మంత్రి అనిత సూచనలు
- గోదావరి జలాలకు ఘన స్వాగతం
- చారిత్రాత్మక ఘట్టంగా కార్యక్రమం

అనకాపల్లి, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): సెప్టెంబర్ 2న పాయకరావుపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో పోలవరం జలహారతి కార్యక్రమ ఏర్పాట్లపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి జిల్లా అధికారులతో సమావేశమైన ఆమె, కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో



2

# స్వర్ణ నియోజకవర్గాలే అభివృద్ధికి మార్గం

- విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై సీఎం సమీక్ష
- పేదరిక నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ
- ప్రజల భాగస్వామ్యంతోనే అద్భుత ఫలితాలు
- మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం



అమరావతి, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ప్రతి నియోజకవర్గంలో స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలన లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాలంటే ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రణాళికల అమలుతోనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించి వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సీఎం సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని, ప్రభుత్వ సేవలను 2

# వైఎస్ జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు



- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు
- మహిళా నేతల నుంచి జగన్‌కు శుభాకాంక్షలు
- అక్కాచెల్లెమ్మలకు ప్రత్యేక సందేశం
- సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష

తాడేపల్లి, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా నేతలు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నేతలు సంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం జగన్ కూడా వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, ప్రేమ, అనురాగం, ఆత్మీయత, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ 3

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం చంద్రబాబు



- బ్రహ్మకుమారీస్ ప్రతినిధుల ఆత్మీయ సందర్శన
- సీఎంకు రక్షాబంధన్ శుభాకాంక్షల వెల్లువ
- సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగ

అమరావతి, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ ప్రాముఖ్యతను గుర్తు చేశారు. సోదరభావం, పరస్పర గౌరవం, కుటుంబ బంధాలను బలోపేతం చేసే పండుగగా రక్షాబంధన్ ప్రత్యేకతను ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పీతల సుజాత, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆచంట సునీతతో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. వారు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాఖీ కట్టిన మహిళా నేతలతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్రంలో మహిళల 3

# రాఖీ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహా

మెదటి పేజీ తరువాయి



పవిత్ర బంధం తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లను ఆశీర్వదించిన దామోదర్ రాజనర్సింహ, వారు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. మహిళా నాయకత్వం సమాజాభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో విశిష్టమైన స్థానం కలిగి ఉందని మంత్రి తెలిపారు. కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు పరస్పర బాధ్యతలను గుర్తు చేసే వేడుకగా రక్షాబంధన్ నిలుస్తుందని చెప్పారు. సమాజంలో ప్రేమ, అనురాగాలు మరింత పెంపొందేలా ఈ పండుగ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేయగా, మంత్రి కూడా వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

# కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రక్షాబంధన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పార్టీ మహిళా నేతలు రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నాయకులు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమలు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. పండుగ సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో మహిళా నేతలను కేసీఆర్ సాదరంగా ఆహ్వానించి పలకరించారు. రాఖీ కట్టిన అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించి వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగిన వేడుక అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పరస్పర ప్రేమ, ఆప్యాయత, విశ్వాసానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. కుటుంబ బంధాలతో పాటు సామాజిక సంబంధాలను కూడా మరింత బలోపేతం చేసే ప్రత్యేకత రక్షాబంధన్‌కు ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు కేసీఆర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలపై కూడా ఆయనతో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మహిళా నేతల అభినందనలకు స్పందించిన కేసీఆర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. రాఖీ వేడుకలు సాదాసీదాగా జరిగినప్పటికీ ఆత్మీయత నిండిన వాతావరణంలో కొనసాగాయి. కేసీఆర్ మహిళా నేతలను ఆశీర్వదించి వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయగా, నాయకులు కూడా మాజీ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

# పోలవరం జలహారతికి సర్వం సిద్ధం

మెదటి పేజీ తరువాయి



పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన ప్రతి అంశంపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటన సందర్భంగా నిర్వహించనున్న పోలవరం జలహారతి కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున రవాణా, భద్రత, తాగునీరు, పార్కింగ్, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అనిత అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు కార్యక్రమ ప్రాంగణంలో పూర్తి స్థాయి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని ఆమె కోరారు.గోదావరి జలాలు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేరుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు సముద్రంలో కలిసిపోయే నీటిని ప్రజల అవసరాలకు వినియోగించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలిస్తున్నాయని ఆమె అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రైతాంగానికి ఈ జలాలు ఎంతో మేలు చేయనున్నాయని, సాగునీటి అవసరాలకు దీర్ఘకాలిక పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. గోదావరి జలాల రాకతో వ్యవసాయం, తాగునీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నీటి వనరుల అనుసంధాన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల ప్రభావం చూపనున్నాయని ఆమె అన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రజలందరూ ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో పాటు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ, హౌసింగ్ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఏపీ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, చింతకాయల రాజేష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి సంబంధించి అధికారులు తమ కార్యాచరణను వివరించారు. సెప్టెంబర్ 2న జరిగే జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు గర్వించేలా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అనిత పేర్కొన్నారు. గోదావరి జలాలకు ఘన స్వాగతం పలుకుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనున్నామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమానికి తుమ్మల కీలక ఆదేశాలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధిని మరింత బలోపేతం చేయడానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, సహకార శాఖల పరిధిలోని అంశాలపై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో యాంత్రీకరణ పథకం, ఎరువుల లభ్యత, ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. రైతులకు అందించే ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించాల్సిన పనిముట్లను ఖరారు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈసారి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. మధ్యవర్తుల జోక్యానికి తావులేకుండా రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులకు సూచించారు. పనిముట్ల సరఫరా కోసం ఎంప్యానెల్ లిస్టును పరిశీలిస్తున్న హాకా అధికారులు త్వరలో తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.రాష్ట్రంలో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఫెర్టిలైజర్ యాప్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. రైతులకు యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని, బుకింగ్, కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేయాలని ఆదేశించారు. యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాల వల్ల ఒత్తిడి ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులకు కూడా కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని మంత్రి తుమ్మల డిమాండ్ చేశారు. కేవలం యూరియాకు మాత్రమే అధిక సబ్సిడీ ఉండటం వల్ల రైతులు సమతుల్య ఎరువుల వినియోగానికి దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అన్ని రకాల పోషకాలు పంటలకు అవసరమని, అందుకు అనుగుణంగా సబ్సిడీ విధానం ఉండాలని కేంద్రానికి సూచించినట్లు తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. రైతులు దరఖాస్తు చేసిన రెండు మూడు రోజుల్లోనే మొక్కలు అందేలా సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. నర్సరీల్లో లక్ష్యానికి రెండింతల మొక్కలను సిద్ధం చేయాలని, అవసరమైతే ఇతర శాఖల ఖాళీ భూములను వినియోగించుకోవాలని ఆదేశించారు. డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు వేగంగా కల్పించి, ఆయిల్‌పామ్ మిల్లుల నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రెండు నుంచి మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. హాకా, రెడ్కో సంస్థల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, కోఆపరేషన్ స్పెషల్ కమిషనర్ రాహుల్ రాజ్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాషా, హాకా ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం రేవంత్

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు మహిళా మంత్రులు, మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ ముఖ్యమంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మితో పాటు కమిషన్ సభ్యులు కూడా పాల్గొని ముఖ్యమంత్రికి రక్షాబంధన్ శుభాకాంక్షలు అందించారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు సమాచారం. వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల మహిళా చైర్‌పర్సన్లు కూడా ముఖ్యమంత్రిని కలిసి రాఖీలు కట్టారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యంపై వారు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణకు చేపడుతున్న చర్యలను అభినందిస్తూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుని రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలని ఆకాంక్షిస్తూ రక్షాబంధన్ పండుగ సందేశాన్ని వివరించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలియజేసి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.మలక్‌పేట్ ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ముఖ్యమంత్రి నివాసానికి వచ్చి రాఖీలు కట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులు ముఖ్యమంత్రికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేయగా, సీఎం వారితో ఆత్మీయంగా మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం సోదరభావం, పరస్పర గౌరవం, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచింది. సమాజంలో మహిళల గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రక్షాబంధన్ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# స్వర్ణ నియోజకవర్గాలే అభివృద్ధికి మార్గం

మెదటి పేజీ తరువాయి




పారదర్శకంగా అందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.విజన్ యాక్షన్ ప్లాన్ అమలులో యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్ట్‌నర్ల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత, డేటా ఆధారిత విధానాలను ఉపయోగించి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్ డిపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తుందని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం

# వైఎస్ జగన్‌కు రాఖీలు కట్టిన మహిళా నేతలు




అని పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మల పట్ల గౌరవం, బాధ్యత, రక్షణ భావనలను గుర్తు చేసే ప్రత్యేక వేడుకగా రక్షాబంధన్ నిలుస్తుందని తెలిపారు. సమాజంలో పరస్పర అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప సంప్రదాయంగా దీనిని అభివర్ణించారు. రాష్ట్రంలోని ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు, ప్రతి మహిళకు, ప్రతి బాలికకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. మహిళలు ఎల్లప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వారి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకున్నారు. ప్రతి కుటుంబానికి మహిళలే బలమని, వారి సంక్షేమం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని అన్నారు. మహిళల కృషి ప్రతి కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపిస్తోందని వైఎస్ జగన్ కొనియాడారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, సామాజిక సేవ తదితర రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మహిళలు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన అభిప్రాయపడ్డారు. రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి బాలికకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని జగన్ ప్రార్థించారు. చిన్నారులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ, ప్రతి బాలికపై దేవుడి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ వారి రక్షణ, సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మహిళల భద్రత, గౌరవం కాపాడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాఖీ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగాయి. మహిళా నేతలు జగన్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన కూడా వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రేమ, అనురాగాలు, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో సీఎం చంద్రబాబు




సాధికారత, భద్రత, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. మహిళల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు కూడా ముఖ్యమంత్రిని కలిసి రాఖీలు కట్టారు. సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం పెంపొందాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఆశీర్వచనాలు అందించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని కార్యక్రమంలో పలువురు నాయకులు పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మలు, సోదరుల మధ్య ప్రేమ, విశ్వాసం, రక్షణ భావనలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సాగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బంధాలు మరింత బలపడాలని, ప్రతి ఇంట ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యతతో సమాజం మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# శ్రీరామ నామ హృదయ కలశం అందజేత

హుజూర్‌నగర్ ఆగస్టు 28 మనప్రజాప్రతినిది: శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి 70వ వసంతాల సందర్భంగా హుజూర్‌నగర్‌లో చేపట్టిన శ్రీరామనామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా శ్రీరామనామ హృదయ కలశాన్ని పురపాలక సంఘ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు శ్రీనివాస్ గౌడ్, పద్మ బియ్యం సమర్పించారు. భక్తి, ఆధ్యాత్మికతను ప్రతి ఇంటికి చేరువ చేయాలనే సత్సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు అట్లూరి మంజుల హరిబాబు, దొంతిరెడ్డి పద్మ, మాధవి, శిరీష,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# మహానందీశ్వర ఆలయంలో రెడ్యం దంపతుల ప్రత్యేక పూజలు

ఖాజీపేట మనప్రజాప్రతినిధి ఆగస్టు 28: వేంపల్లె మండలం నందిపల్లెలోని శ్రీ మహానందీశ్వర ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి రెడ్యం లక్ష్మీప్రసన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న రెడ్యం దంపతులు శ్రీ శివుడు, శ్రీ మహానందీశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దుంపలగట్టు, తుడుమలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్యం నాగేశ్వరరెడ్డి, సానేపల్లె సుబ్బారెడ్డి, మునెల్లి వెంకటసుబ్బయ్య (చిన్నా) తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పనుల్లో స్పీడు పెంచాలి

హుజూర్ నగర్//ఆగస్టు 28 మనప్రజాపతినిది:ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హుజుర్ నగర్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలి , ఏమైనా చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిఫై చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇండ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణాలు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ బండకవిత మున్సిపల్ అధికారులు, గుద్దేదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నార



# ఘనంగాముత్యాలమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ట

హుజూర్ నగర్ మన ప్రజా ప్రతినిధి: హుజూర్ నగర్ మండల పరిధిలోబూరుగడ్డ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం కాకతీయుల కాలంనాటి పురాతన ముత్యాలమ్మ తల్లి (ఊరు ముత్యాలమ్మ) పురాతన గుడి కొంత శిథిలావస్థకు చేరగా నూతన గుడి నిర్మాణం. ప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజులుగా గ్రామ ప్రజల సహకారాలతో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని నేడు విగ్రహాలను ప్రతిష్ట చేయడం జరిగినది మొదటగా ముత్యాలమ్మ తల్లి విగ్రహం పోతురాజు విగ్రహం జంట నాగుల విగ్రహాలను పండితులు ప్రతిష్ట గావించినారు, ముడుంబై హరీష్ కుమార్ ఆచార్యులు నేతృత్వంలో రాజశేఖర్ చారి మరియు వారి బృందం యజ్ఞ కార్యక్రమాలను పూర్తి చేసి నేడు ప్రతిష్టను పూర్తి చేసినారు, గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని నవధాన్యాలు కొబ్బరికాయలతో అమ్మవారిని దర్శించుకున్నారు, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని, స్థానిక సర్పంచ్ ఎరగాని రాధా నాగరాజులతో కలిసి రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ లు ప్రారంభించినారు, కార్యక్రమంలో కారింగుల సముద్ర, మాజీ సర్పంచ్ షేక్ సలీమా, మాజీ దేవాలయ చైర్మన్ఎరగాని గురవయ్య, షేక్ అలీ, బత్తిని వెంకన్న,మండ ఉపేందర్, ఎరగని మట్టపల్లి, ఎరగని గురవయ్య,ఉపేందర్, బెల్లంకొండ మట్టపల్లి, శేఖర్, సోమ గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వం

ప్రజాప్రతినిధి//కడప ఆగస్టు 28: కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. కడపలో కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు 40 నుంచి 70 శాతం వరకు పెరిగి సామాన్యులపై భారం వడిందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.21,243 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.6 నుంచి రూ.10 వరకు అధికంగా ఉన్నాయని, వ్యాట్, అదనపు వ్యాట్, రోడ్డు డెవలప్‌మెంట్ సెస్సును తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కూడా ఉపసంహరించుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్, వెంకటసుబ్బయ్య, ప్రసాద్‌గౌడ్, గౌస్‌పీర్, మామిళ్ల బాబు, హరిప్రసాద్, మల్లెం విజయభాస్కర్, కోటపాటి లక్ష్మయ్య, గంగయ్య, ఏకాదశిరెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను నివారిద్దాం

కడప//ప్రజాప్రతినిధి కడప, ఆగస్టు 28: రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని పోలీసులు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ భాస్కర్ మాట్లాడుతూ రహదారులపై వేగ నియంత్రణ పాటించడంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని తెలిపారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా ప్రయాణించడం ప్రమాదకరమన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం.. విలువైన ప్రాణాలను కాపాడుకుందాం” అనే సందేశాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులకు చేరవేయాలని విద్యార్థులను కోరారు






# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి




కడప//ప్రజాప్రతినిధి ఆగష్టు 28:శ్రీహరి డిగ్రీ కాలేజీలో పోలీస్ కళా–జాగృతి బృందం అవగాహన నాటిక ప్రదర్శన మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతలో చైతన్యం కల్పించడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు గురువారం కడప పట్టణంలోని శ్రీహరి డిగ్రీ కాలేజీలో పోలీస్ కళా–జాగృతి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కళా–జాగృతి బృందం ఇన్‌చార్జ్ జి. నరసరామ్ నేతృత్వంలో బృంద సభ్యులు 'ఓ యువతా... మేలుకో' అనే సందేశంతో పాటలు, నాటికలు, కళారూపాల ద్వారా విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే ప్రమాదాలను సూటిగా, ఆకట్టుకునే రీతిలో వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్.ఐ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగించడం, విక్రయించడం, రవాణా చేయడం లేదా వాటికి ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, అలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తుపదార్థాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కడప ఫ్యాక్షన్ జోన్ ఉమెన్ ఎస్.ఐ. లక్ష్మీదేవి మాట్లాడుతూ, విద్యార్థులు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కాలేజీ ప్రిన్సిపాల్ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ, మత్తుపదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై, సామాజిక విలువలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ తమ తోటి విద్యార్థులను కూడా చైతన్యవంతులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో "యువతా మేలుకో మత్తు నుండి తేరుకో", "డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు", "మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం భవిష్యత్తును కాపాడుకుందాం" అంటూ నినాదాలు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞాత్మక సందేశాన్ని చాటిచెప్పారు. పోలీస్ కళా–జాగృతి బృందం పాటలు, నాటికలు, కళారూపాల ద్వారా అందించిన సందేశం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు, మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై వారిలో అవగాహనను మరింత పెంచింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో పాటు పోలీస్ కళా–జాగృతి బృందం సభ్యులు సుశీల, మేషక్, ఉదయ్, శ్రీరామ్, మధు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక అల్లాదుర్గ్ ఆగస్టు 27/:అల్లాదుర్గం.. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆప్యాయతలకు ప్రతీక అయినా రాఖీ పండుగ వేడుకలు శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టింటి నుండి మెట్టినింటికి వెళ్లిన చెల్లెల్లు, అక్కలు, అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టే ఈ బంధం జన్మజన్మల కొనసాగాలని దేవుని కోరుకున్నారు. రాఖి పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో అక్క, చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఆశీర్వాదం పొందారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రాఖీ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అన్నదమ్ములు కు అక్క చెల్లెలు లు రాఖీలు కట్టి తిలకం దిద్ది మిఠాయిలు తినిపించారు. సాంప్రదాయ బద్ధంగా చీరలు ఇచ్చి ఒడి బియ్యం పోసి కలకాలం సంతోషంగా ఉండాలని అక్కా చెల్లలు ను జీవించి ఘనంగా రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు.

# మాలలకు జరుగుతున్న అన్యాయంపై చలో సెక్రటేరియట్ ముట్టడి

## మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ





నర్సాపూర్ మన ప్రజా ప్రతినిధి ఆగస్టు 28 :కేంద్రంలో బీజేపీ పాలన వచ్చిన తర్వాత దళితులకు ఉన్న రక్షణ చట్టాలను తొలగిస్తూ, దళితుల అనైక్యతకు భీజం వేస్తుందని జాతీయ మాలమహానాడు రాష్ట్ర పొలిటీబ్యూరో సభ్యులు ర్యాకం శ్రీరాములు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలో ఛలో సెక్రటరియేట్ కరపత్రం విడుదల చేసి వారు మాట్లాడుతూ రోస్టర్ విధానం మూలంగా మాలలకు అన్యాయం జరిగిందని ద్వాజమేతారు. వర్గీకరణ పూర్తి రాజ్యాంగ వ్యతిరేకంగా నిర్వహించారాని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల అస్థిత్వానికి మాల జాతి అంతానికి చేసిన కుట్రలో భాగమే రోస్టర్ విధానం అని మండిపడరు. గ్రూప్ 1లో 15 కులాలు కేటాయించి 1% రిజర్వేషన్, గ్రూప్ 2 మాదిగ దాని అనుబంధ 18 కులాలను చేర్చి 9%, గ్రూప్ 3లో మాల అనుబంధ 25 కులాలను చేర్చి కేవలం 5% శాతం రిజర్వేషన్ కేటాయిచడం దూర్మార్గం అన్నారు. దీని మూలంగా మాల ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆగష్టు 31 నా నిర్వహించే ఛలో సెక్రటెరెట్ జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, రాష్ట్ర నాయకులు ఊరట్ల శివ, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు, కౌన్సిలర్ పంభాల భిక్షపతి, యువజన నాయకులు నీరుడి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత, అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ,ఆగస్టు28:సోదర సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుక చేగుంట మండల కేంద్రం పాటు చందాయిపేట్, మక్కారాజ్ పేట్, చిన్న శివనూర్,ఆయా గ్రామాల్లో శుక్రవారం కనుల పండువగా జరిగింది. సోదరీమణులు తమ సోదరులకు రక్షాబంధన్ కట్టి మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా సోదరీమణులు దూర ప్రాంతాల నుంచి పుట్టింటికి వచ్చి తమ ఆప్యాయతను చాటుకున్నారు. పట్టణ కేంద్రం లొ మిఠాయి, రాఖీల దుకాణాలు కిటకిటలాడాయి.

# టైప్–1 మధుమేహ బాధిత చిన్నారులతో అమిత్ షా రాఖీ వేడుక

**- మోదీ ప్రభుత్వ సేవా దృక్పథానికి నిదర్శనమని వ్యాఖ్య**

**- ఉచిత ఇన్సులిన్ పథకాన్ని ప్రశంసించిన కేంద్ర మంత్రి**

**- చిన్నారుల కుటుంబాలకు భరోసా కల్పించిన అమిత్ షా**

అహ్మదాబాద్, ఆగస్టు 28 (మనప్రజాప్రతినిధి): కేంద్ర హోంమంత్రి అమిత్ షా రక్షాబంధన్ సందర్భంగా తన పార్లమెంటరీ నియోజకవర్గమైన అహ్మదాబాద్‌లో టైప్–1 మధుమేహంతో బాధపడుతున్న బాలికలతో కలిసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు అమిత్ షాకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, ఆయన వారికి ఆశీస్సులు అందించారు. రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీక అని అమిత్ షా పేర్కొన్నారు. ఈ సందర్భంగా టైప్–1 మధుమేహంతో బాధపడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన అమిత్ షా, ఈ వ్యాధితో బాధపడే పిల్లలు జీవితాంతం ఇన్సులిన్ ఇంజెక్షన్లపై ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. దీనివల్ల కుటుంబాలపై గణనీయమైన ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా టైప్–1 మధుమేహంతో బాధపడుతున్న చిన్నారులకు జీవితాంతం ఉచిత ఇన్సులిన్ అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అమిత్ షా వెల్లడించారు. ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు ఆర్థిక ఉపశమనం పొందుతున్నాయని, పిల్లల ఆరోగ్య సంరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేని కార్యక్రమాన్ని భారత్ విజయవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సామాన్య ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 'సేవ, సానుభూతి, భద్రత' అనే విలువలను ఆచరణలో చూపించే కార్యక్రమమే ఈ ఉచిత ఇన్సులిన్ పథకమని అమిత్ షా అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, వారి కుటుంబ సభ్యులతో అమిత్



# కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను జరుపుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోదరిమని మమత శ్రీధర్ రెడ్డి , సోదరులు అయినటువంటి తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి అమర్ చేరుకు అజయ్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదరి మమత శ్రీధర్ రెడ్డి సోదరులకు రాఖీ కట్టి, రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. కుటుంబ సభ్యులంతా కలిసి రాఖీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో సోదర సోదరీమణుల బంధానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆ ఆత్మీయ బంధాన్ని రాఖీ పండుగ మరింత గుర్తు చేస్తుందని అన్నారు. రాఖీ పండుగ ప్రతికుటుంబంలో ప్రేమానురాగాలు, ఆత్మీయతను మరింత పెంపొందించాలని, సోదర సోదరీమణుల మధ్య అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి

## తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాఖీ కట్టారు



వేములవాడ, ఆగస్టు 28:మనప్రజాపతినిధి:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎల్. రమాదేవి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆది శ్రీనివాస్ కూడా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ వివరాలను ఆలయ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ( పి ఆర్ ఓ ) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు

# గుండెపోటుతో పారిశుద్ధ కార్మికుడు మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 28:చిన్న శంకరం పేట్ మండల పరిధిలోని జంగారాయి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికుడు పోతరాజు పోచయ్య(40) రాత్రి భోజనం చేసి నిద్రించగా నిద్రలోనే గుండెపోటుతో మరణించాడు, గతంలో ట్రాన్స్కో లో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేసిన ఆయన ప్రస్తుతం గ్రామంలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు,

# డ్రైవర్ కుటుంబానికి రూ.5 లక్షల భీమా చెక్కు




సూర్యాపేట, ఆగస్టు 27 (మనప్రజాప్రతినిధి): సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొడవళికంటి యాకయ్య కుటుంబానికి డ్రైవర్ ప్రమాద భీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అందజేశారు. యాకయ్య ఇటీవల పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టి ఆయనపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. యాకయ్య మృతి కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టిందని నాయకులు పేర్కొన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడం వల్ల ఆర్థికంగా, మానసికంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2015లో ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద భీమా పథకం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందడం కొంత భరోసాను కల్పిస్తుందని అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యాకయ్య భార్య కవితకు రూ.5 లక్షల భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగదీష్ రెడ్డి, కార్మికులు, డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన పథకాలు అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ, డ్రైవర్ ప్రమాద భీమా పథకం ద్వారా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గతంలో ప్రవేశపెట్టిన పథకాల ప్రాముఖ్యత ఇలాంటి సందర్భాల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. బాధిత కుటుంబానికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.ఏ. రజాక్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకెపెల్లి రఘునందన్ రెడ్డి, కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని సోమేశ్, దావుల వీరప్రసాద్, బెజ్జంకి శ్రీరాం రెడ్డి, పోలుమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రేసు వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు నల్ల మధు రెడ్డి, పాతూరి లింగారెడ్డి, ఏలేటి మల్లారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ నాయకులు అండగా నిలవాలని